# India announces US$ 200,000 immediate relief assistance to Tonga in the wake of tsunami

January 25, 2022

## సునామీ నేపథ్యంలో టోంగాకు 2,00,000 డాలర్ల తక్షణ ఉపశమన సహాయాన్ని ప్రకటించిన భారత్

జనవరి 25, 2022

1. 2022 జనవరి 15న కింగ్‌డమ్ ఆఫ్ టోంగాను సునామీ ముంచెత్తడంతో దేశంలోని భారీ సంఖ్యలో ప్రజలు ప్రభావితులయ్యారు అలాగే మౌలిక సదుపాయాలు గణనీయంగా దెబ్బతిన్నాయి.

2. ఈ అసాధారణ విపత్తు కారణంగా సంభవించిన నష్టం ఇంకా విధ్వంసానికి గాను కింగ్‌డమ్ ఆఫ్ టోంగా ప్రభుత్వం మరియు ప్రజలకు భారత్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

3. ఫోరమ్ ఫర్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ (ఎఫ్ఐపీఐసీ) కింద సన్నిహిత మిత్ర దేశంగా అలాగే భాగస్వామిగా మరియు టోంగాకు చెందిన స్నేహపూర్వక ప్రజలకు సంఘీభావంగా, కింగ్‌డమ్ ఆఫ్ టోంగాలో ఉపశమన, పునరావాస మరియు పునర్నిర్మాణ చర్యలకు చేదోడుగా నిలిచేందుకు భారత ప్రభుత్వం 2,00,000 డాలర్ల తక్షణ ఉపశమన సహాయాన్ని అందిస్తోంది.

4. 2018లో గీతా తుఫాను సందర్భంగా, ప్రకృతి వైపరీత్యాల కారణంగా అప్పుడు సంభవించిన సంక్షోభం మరియు విధ్వంసం సమయంలో టోంగాకు భారత్ అండగా నిలిచింది. విపత్తు రిస్క్ తగ్గింపు మరియు నిర్వహణ అనేది ప్రధాని నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో ప్రకటించిన భారత్ యొక్క ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనీషియేటివ్ (ఐపీఓఐ)కు సంబంధించి ఒక ప్రధానమైన మూల స్తంభం.

**న్యూఢిల్లీ**

**జనవరి 25, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.